కాఁచు పథ్యము రేపకడ తమ్ములములతోఁ
దోలిఁ దోలి నొకరెంటఁ గలయవలయు
నంతంత నెక్కించి యటమీఁదఁ జేయుత
మ్ములములయందుఁ గప్పురము మేలు
తోడిమెయును దుదయును బుచ్చి నడిమి యీనె
లేక తడియొత్తి మడఁచిన యాకు లెస్స
ప్రథమరసమును రెండవరసము నుమిసి
యంతమీఁదట రస మాను టమృతసేవ. 47

తాంబూలదళములకు నై
జంబయ్యెను గుణము ఛేదశక్తియుఁ గఫపై
త్త్యంబులఁ జెఱుచుటయును గం
దంబు మొగంబునకు నొసఁగఁ బాఁజాలుటయున్. 48

పూగమునకు గుణములు పై
త్త్యాగదముం జెఱుచుటయును నాఁకలి మృదులీ
లాగతిఁ బుట్టించుటయును
వేగమె దాహంబు నణఁచు విన్నాణంబున్. 49

లఘుకారి క్రిమిదోషవిఘటనసంధాయి
దీపననిర్దోషదీప్తికరము
పాషాణచూర్ణంబు పైత్త్యవాతఘ్నంబు
శంఖచూర్ణము కఫపైత్త్యహరము
చిప్పలసున్నంబు శ్లేష్మంబు హరియించు
గుల్లసున్నము వాతగుణముఁ జెఱుచుఁ
దెలివిచ్చుఁ జాలముత్తియపుసున్నము చూర్ణ
పర్ణ మాయువునకు బాధకంబు

తే. పత్రమూలములను రోగపటల ముండు
నగ్రమది పాపములకెల్ల నాశ్రయంబు
నడిమి యీనియబుద్ధి వినాశకరము
వీని వర్జించి తగఁ జేయు వీడియంబు 50

చ. వదనవికాససౌరభవివర్ధనకారి లసన్మదాపహం
బుదరవిశేషసౌఖ్యకర ముగ్ధతదోషబలప్రహారి స
మ్మదజనకంబు తమ్ములము మానవతీపరిభోగ వేళలన్
మదనపునర్నవీకరణమంత్రము తుల్యమె దాని కెద్దియున్. 51

తే. క్షీరభోజి యై యెపుడు వేగిరముతోడ
తమ్ములముఁ గొన్నఁ గుష్ఠ మాతని నశించు
గడియలోఁ గొన్న మేహంబు గదుసు నౌల
గడియలోఁ గొన్న మూత్రరోగంబు నొందు. 52

సీ. ఒప్పనిగంధంబు నొంద కున్కియు గాదు
మొగమునఁ గలరోగములను జెఱుచుఁ
జెదరని కెంజాయఁ జెందిదంతములు ము
ప్పోర్చువల్లుగఁ జేయు నుదరశుద్ధి
గలిగించుఁ గర్పూరకలితతాంబూలంబు
కఫవాతపైత్యంబు క్రాఁచు భేది
రక్తపైత్యహరంబు రతిసౌఖ్యదము నాసి
కాగదసంతుష్టియకారణంబు

తే. కన్నులకు శైత్య మొనరించుఁ గంఠమునకు
మధురరుచిఁ జేయుఁ బొందించు మంగళములు
దగ్గలుగు జిహ్వ చెడ దెట్టి దప్పియైనఁ
దిమ్ముబమ్ముఁ గప్పూరముతోడి తమ్ములమున. 53

ఆ. క్షయము రక్తపైత్యగతి వెట్టి భ్రమ పాండు
రోగ మక్షిగదము రొమ్ము నొప్పి
కడుపునొప్పి గ్రహణి క్షయకాస గలిగిన
వారు తమ్ము... మ్ము వలదు చేయ. 54

క. పగలును సంధ్యలుం బర్వము
లగుదినములఁ జెలు నుడిగి యర్ధాపురాత్రుల్
మిగులఁగఁ దమకము సేయక
తగు సమ్యోగము లెఱిఁగి తరుణులఁ గవయన్. 55

క. సురతంబు పగలు చేసినఁ
బురుషునియాయువు నశించుఁ బుట్టును బాపో
త్కర మగుసంతతి సంధ్యల
సిరి దొలఁగును బర్వతిథుల సిద్ధము రాత్రిన్. 56

సీ. ............ప్రజనీయులు
తగఁ దన్ను నేలి నాతని పురంధ్రి
బంధువు స్త్రీలు, బ్రాహ్మణోత్తముభార్య
చెలికాసి పడఁతి వీరల దలంప
మాతృసమానలు మనువు దప్పిన యింతి
కన్నియ ముదిసినకాంత రూప
శీలగుణమ్ముల చేత జిక్కి... సంకీర్ణ మైన
మగువయుఁ దనజాతిమాత్రకంటె

తే. నతిశయంబు బగువర్ణంబు నతివ బొగ్గు
చాయ మేనిది కడుఁ బల్లచాయపడఁతి
పెద్దవళులది కడురోగి తద్ద బహుగు
గేడి గు జననంబును వీరిఁ గూడఁ జనదు. 57

# చారుచర్యపద్యలఘుటీక

1. శ్రీకీర్తిభారతీసంపత్త్యున్నతపదుఁడు = లక్ష్మి కీర్తి సరస్వతు లెడ తెగనిసంపద నొసఁగువాఁడు.

2. వైద్యసునీతిధర్మనిర్వ్యాజపథానుసారమగునట్లుగ = వైద్యము మంచి నీతి ధర్మము కపటములేనిదవడి వీనికి తగునట్లుగ, నిర్జరభాషఁ = దేవభాషలో సంస్కృతభాషయందు.

3. అఘనాశకమతిఁ = పాపమును పోఁగొట్టుకొనెడిబుద్ధితో, దంతధావనవిధిజ్ఞుండై = పండ్లుతోముకొనుపద్ధతి నెఱిఁగినవాఁడై, మౌనోపేతుం డగుచు = మౌనముతోఁ గూడినవాఁడై.

4. ఖదిరము = చండ్ర, వటము = మఱ్ఱి.

5. కణము = గుగ్గిలపుచెట్టు, బీజపూరము = మాదీఫలము, కరంజకము = కానుఁగు, దాడింబము = దానిమ్మ, సింధువారంబు = వావిలి.

6. కఫపైత్యక్షయకారి = శ్లేష్మమును పైత్యమును పోఁగొట్టునది, శ్రుతిద్వయనాడిశుద్ధికరము = రెండుచెవ్వులకు నాడులకు శుద్ధిని కలిగించునది, నయనహితము = కన్నులకు మంచిది.

7. తెలియుచు నిద్రఁ = నిద్రనుండి మేలుకొనుచు, శౌచవిధిదీర్చి = మూత్రపురీషములను విడిచి, అనుష్ఠితదంతకాష్ఠుఁడై = పండ్లుతోముకొనినవాఁడై, హుతాగ్నియై = అగ్నిహోత్రమునందు, హోమము చేసినవాఁడై, గృహకృత్యకారి = ఇంటిపనులను జేయువాఁడు, ప్రభాతకాలమున = ప్రాతఃకాలమునందు, వారిజగర్భకులప్రసూతికిఁ = బ్రాహ్మణవంశమునఁ బుట్టినవానికి.

